




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 25 ఫిబ్రవరి 2026

## ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. రామకృష్ణ రావు.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరిక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్య దర్శులు, కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి




మాట్లాడుతూ.ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.పరిక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరిక్ష



మిగతా 2 లో..

## ప్రభుత్వం అమలు చేస్తున్న డిజి- ఐపాస్ విధానం

# వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి:**

జిల్లా లో పరిశ్రమల అనుమతుల ప్రక్రియలో ఆలస్యం జరగకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న డిజి- ఐపాస్ విధానం ప్రకారం పారదర్శకతతో ,వేగవంతంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు మంగళవారం

మిగతా 2 లో..

## డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించండి మహాప్రభో

5 లో..

## చోరీ కేసును చేదించిన జోగిపేట పోలీసులు

8 లో..

## ఇంద్రేశం రూపు రేఖలు మార్చేద్దాం

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

ఒక్కటైతే సాధ్యం... ఇంద్రేశాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం....

ఎమ్మెల్యే పిలుపు



నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీని సమిష్టి సహకారం, సమన్వయంతో ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో

మిగతా 2 లో..

## కేసీఆర్ సీఎం కావాలని ....

# ప్రజలు కోరుకుంటున్నారు

-బీరప్ప ఉత్సవాలకు కెసిఆర్ సహాయం అందించి, మిమ్మల్ని గుర్తు చేశారు

-చింతమడక బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

మళ్లీ కెసిఆర్ సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చింత మడక గ్రామం లో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో ఆయన పాల్గొని, బీరప్ప స్వామి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ తన గ్రామస్తులు అందరిని అడిగనట్లు చెప్పారని, బీరప్ప ఉత్సవాలకు సహాయం కూడ అందించారన్నారని అన్నారు. బీరప్ప స్వామి దయతో, అందరి ఆశీస్సులతో కెసిఆర్ మళ్లి ముఖ్యమంత్రి అవుతాడన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

సిద్దిపేట రూరల్

మిగతా 2 లో..

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



2 లో..

# ప్రభుత్వం అమలు చేస్తున్న డిజి-ఐపాస్ విధానం వేగవంతం చేయాలి



(మొదటి పేజీ తరువాయి..)

మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ--టీఎస్ ఐపాస్ ఓ సిఎస్ఆర్ నిధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.పరిశ్రమల అనుమతుల ప్రక్రియలో ఆలస్యం జరగకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న టీజీ- ఐపాస్ విధానం ప్రకారం పారదర్శకత, వేగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన అన్ని అనుమతులను ఒకే వేదికపై అందించే విధానాన్ని అధికారులు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.కాలుష్య నియంత్రణ మండలి అనుమతుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లుకు తావుకుండా అధికారులు ఖచ్చితత్వంతో వ్యవహరించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిఎస్ఆర్ నిధుల వినియోగంపై కూడా కలెక్టర్ విస్తృతంగా సూచనలు చేశారు. విద్య, ఆరోగ్యం, హాస్టల్ సంక్షేమం వంటి అత్యవసర రంగాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు ప్రతిపాదించిన అత్యవసర అభివృద్ధి కార్యక్రమాలకు సిఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు.సంక్షేమ శాఖల హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు న్యూట్రిషన్ కిట్ల సరఫరా, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ గ్రౌండ్ అభివృద్ధి , విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసుల ఏర్పాటు, మోడల్ స్కూల్స్--సైన్స్ ల్యాబ్‌ల అభివృద్ధి, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లు , టాయిలెట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న హాస్టల్ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ డబ్ల్యు ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . పారిశ్రామిక వేత్తల సహకారంతో సిఎస్ఆర్ నిధులను పారదర్శకంగా వినియోగించాలన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పాండు, సిపిఓ బాలశౌరి, జిఎం డిఐసి తుల్జారాం నాయక్, ఎల్‌డిఎం నర్సింగరావు, ఇడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం పాలనలో పాల్గొన్న నంగునూరు విద్యార్థులు..

మేజర్ న్యూస్, నంగునూరు:-



నంగునూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.స్వయం పాలన దినోత్సవం లో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా యు.నందిత, ఎంఈఓ గా రాగుల వంశీకృష్ణ, డీఈవోగా అర్జున్ తో పాటు పలువురు విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా నిర్వహించారు. విద్యార్థుల స్వయం పాలన దినోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ దేశి రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి , ఉపాధ్యాయులు కల్లాటి శ్రీనివాస్, అల్లూరి మహేందర్ రెడ్డి , గోవిందరం వెంకటేష్ , బట్ట బాలకిషన్ , దాసరి రజిత , ప్రియాంక ,సిఆర్పి శ్రీ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి





రామాయంపేట మేజర్ న్యూస్

రామాయంపేట మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను ఇంటర్ పరీక్షలు ఏర్పాట్ల కోసం సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న 28 ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాటు అయినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, త్రాగు నీటి, విద్యుత్తు,మెడికల్ కిట్ అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షకు ముందు తర్వాత ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్ వాహనం ద్వారా పరీక్ష పేపర్లు తరలించాలన్నారు. విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలను చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ రజనీ కుమారి , కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్భందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

కంద్రాలకు తరలించాలన్నారు.విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత మెడికల్ పోలీస్, ఆర్టీసీ, ట్రెజరీ, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు



(మొదటి పేజీ తరువాయి..)

గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దొంగల శ్రీకాంత్ రెడ్డి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం బచ్చాయి పల్లి గ్రామ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం ఎల్లం తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఆయా కుటుంబాలకు అన్నివిధాలుగా అండగ ఉంటానని అధైర్య పడొద్దని అన్నారు.

# ఇంద్రేశం రూపు రేఖలు మార్చేద్దాం

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులుగా పని చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదేళ్లపాటు ప్రతి వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.ఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని.. అతి త్వరలో వీటికి సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులను సైతం అభివృద్ధి పనులకు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇంద్రేశం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లొల్ల హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్

సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి......
తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ పూర్తి సహకారంతో జిల్లా స్థాయి వికసిద్భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఈనెల 27వ తేదీ నాడు కళాశాలలో నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్, తారా ప్రభుత్వ కళాశాలలో 50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ – లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ అనే అంశంపై ఈనెల 27వ తేదీ నాడు జిల్లాస్థాయి వికసిత్తు భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమములో 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల లోపు యువత ఎవరైనా పాల్గొనటకు అర్హులని, పై అంశముపై పాల్గొనదలచిన యువత మై భారత్ పోర్టల్ లో తారా కళాశాల పేరుతో నమోదై, మూడు నిమిషాల నిడివిగల వీడియోను 86882 58990 వాట్సాప్ నంబర్ కు పంపగలరు. పై అంశముపై ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలలో దేనిలోనైనా మూడు నిమిషాలు మాట్లాడి వీడియోను ఈనెల 25 తేదీ ఉదయం 10 గంటల లోపు పంపవలసి ఉంటుంది. ఇందులో ఎంపికైన అభ్యర్థులు తారా కళాశాలలో ఈనెల 27వ తేదీన జరిగే జిల్లా స్థాయి వికసిద్భారత్ యూత్ పార్లమెంట్ ఏ2026 ప్రత్యక్షంగా పాల్గొనుటకు అర్హత పొందుతారని తెలిపినారు.జిల్లా స్థాయి యూత్ పార్లమెంటులో ఎంపికైన పదిమంది అభ్యర్థులు రాష్ట్రస్థాయికి, అక్కడ ఎంపికైన అభ్యర్థులు జాతీయస్థాయి యూత్ పార్లమెంటులో పాల్గొంటారని తెలిపినారు. కావున ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 25వ తేదీ ఉదయం 10 గంటల లోపు లోపు పై అంశముపై మూడు నిమిషాల వీడియో చేసి మరియు వికసిత్తు భారద్వారా అప్లై చేసుకుని పంపగలరని తెలిపినారు (https:// mybharat. gov. in/pages/ event_ detail? event_ nameRViksit- Bharat-Youth-Parliament-2026–Sang are ddy& keyR 96613 5519966) ఏవైనా సందేహాలు ఉంటే 94410690 20 నంబర్ను సంప్రదించాలని కోరినారు.

# శ్రీ చైతన్య పాఠశాల నందు ఇఎస్ఐసి ఆరోగ్య క్యాంపు.



**పటాన్ చేరు మేజర్ న్యూస్.....**
కార్మిక రాజ్య బీమా సంస్థ స్వర్ణోత్సవాలలో భాగంగా బీరంగూడ నందు గల శ్రీ చైతన్య విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఈఎస్ఐ చందా చెల్లింపు చేయు కార్మికులకు మరియు వారి పైన ఆధారపడిన కుటుంబ సభ్యుల కొరకు సంస్థ అభ్యర్థన మేరకు కార్మిక రాజ్య భీమా సంస్థ ( ఇఎస్ఐసి ) మెడికల్ కాలేజ్ డీన్ శ్రీ డాక్టర్ సురేష్ కుమార్ చవాన్ మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం రాధిక – సనత్ నగర్ వార్ల సహకారంతో ఉచిత ఆరోగ్య క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్యాంపు నందు శ్రీ చైతన్య విద్యాసంస్థలలో పనిచేయుచూ నెలసరి ఇఎస్ఐ చందా చెల్లింపు చేయు కార్మికులకు మరియు వారి పైన ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఇఎస్ఐసి మెడికల్ కాలేజ్ మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు మరియు ఇతర సిబ్బంది హాజరై వారికి మధుమేహం, రక్తపోటు, హిమోగ్లోబిన్, కంటి పరీక్షలు మరియు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగు మందులను కూడా అందజేయడం జరిగింది.ఈ విధంగా కార్మికుల వద్దకు ఇఎస్ఐసి సిబ్బంది వచ్చి కార్మికులకు మరియు వారి పైన ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఆరోగ్యపరిక్షా నిర్వహణ ఎంతో ఉపయుక్తంగా ఉన్నదని ఈ సందర్భంగా ఇఎస్ఐసి మెడికల్ కాలేజ్ డీన్ సురేష్ కుమార్ చవాన్ కి మరియు హాస్పటల్ సూపరింటెండెంట్ రాధిక కు కార్మికుల తరఫున శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమా , డైరెక్టర్ నాగేంద్ర కుమార్ మరియు శ్రీ చైతన్య పటాన్ చేరు రీజనల్ ఇన్చార్జ్ మొవ్వ హరికృష్ణ మరియు బీరంగూడ శాఖ ప్రిన్సిపల్ తమ్మినేని సుధా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ క్యాంపులో సుమారు 250 మంది కార్మికులు హాజరై క్యాంపును జయప్రదం చేయడం జరిగిందని తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహా స్థాపన



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**
నియోజకవర్గంలోని ఝూరసంగం మండల పరిధిలోని బర్దిపూర్ ఆశ్రమంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట నిమిత్తము నూతంగా నిర్మిస్తున్న మండప నిర్మాణానికి పూర్తిగా టేకు కట్టెను ఉపయోగించి అద్దాల మేడను నిర్మించుటకొరకు ఈ రోజు బర్దిపూర్ ఆశ్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు చేతుల మీదుగా ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్ ల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ఇట్టి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, రాజు పటేల్, నర్సింలు, మన్నె మల్లేశం, పండితులు పి. ఎం ఆర్ యువసేన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల్లో గట్టు దిట్టం

## హద్నూర్ ఎస్ఐ సుజిత్


**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో, మండల కేంద్రమైన న్యాల్కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న ఇంటర్ పరీక్షా కేంద్రా లను మంగళవారం హద్నూర్ ఎస్ఐ సుజిత్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని, కేంద్రాల సమీపాల్లో జిరాక్స్ సెంటర్లు ఓపెన్ చేయవద్దని, చేస్తే మాత్రం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా పరీక్షలు రాసే విద్యార్థులంతా గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకొని టెన్షన్ లేకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.

# శ్రీ రాచన్న స్వామిని దర్శించుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**




కోహిర్ మండలం బడంపేట గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత రాచన్న స్వామి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవమూల సందర్భంగా మంగళవారం ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం రాచణ్ణ స్వామిని దర్శించుకునున్న అనంతరం ప్రత్యేక పూజలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈ. ఆలయ సిబ్బంది వై.నరోత్తంను ఆలయ కమిటీ సభ్యులు మర్యాదలతో స్వాగతం పలుకుతూ శాలువ పులమాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, శివకుమార్, చెంగల్ జైపాల్, ఆలయ మాజీ చెర్మెన్ శివరాజ్ స్వామి, శివమూర్తి స్వామీ, మఠం సిద్దయ్య స్వామి, ప్రతాప్ రెడ్డి, ఆర్. వీరన్న, సుధాకర్, విజయ్ కుమార్,ఆలయ ఇఓ శివ రుద్రప్ప, జి. బుజంగం, రాంచంద్రప్ప, మిథున్ రాథోడ్, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిపై జిల్లా పరిషత్ సీఈవోను కలిసిన సర్పంచ్

**కొండాపూర్ మేజర్ న్యూస్**
జిల్లా పరిషత్ సీఈవో ఇంచార్జ్ డిపిఓ జానకి రెడ్డి నీ గొల్లపల్లి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలపై చర్చించి అవసరమైన సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో వార్డు మెంబర్లు శ్రీకాంత్ గౌడ్, అస్మా బేగం, అన్వర్ పాషా పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి అధికారులు పూర్తి సహకారం అందిస్తామని సీఈవో హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# హర హర నినాదాలతో బొంతపల్లి నుంచి కొలనుపాక వరకు శివ స్వాముల పాదయాత్ర...

## అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో యాత్ర...



**గుమ్మడిదల మేజర్ న్యూస్**

గుమ్మడిదల మండల కేంద్రంలోనీ శ్రీ వీరభద్ర స్వామి బొంతపల్లి దేవస్థానం నుండి ఆలేరు జనగామ, కొలనుపాక ,సోమేశ్వర చండికామాత ఆలయం కు మంగళవారం శివ స్వాములు పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ గురుస్వామి మాట్లాడుతూ.. శివనామ స్మరణతో గ్రామాల గుండా సాగిన యాత్ర చేపట్టడం సంతోషంగా ఉంది అని తెలిపారు. బొంతపల్లి శ్రీ వీరభద్ర సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములతో కలిసి బయలుదేరడం జరిగిందని తెలిపారు. నియమ నిష్టలతో ఉపవాస దీక్ష కొనసాగిస్తూ శివ మాల ధారణ వేసుకున్న ప్రతి ఒక్కరు 41 రోజుల దీక్షలు చేపట్టి ఇరుముడి కట్టుకుని శివయ్య సన్నిధికి బయలుదేరినట్లు ఆయన తెలిపారు. దీక్ష ఫలసిద్ధి కోసం శివ దర్శనం ప్రధాన లక్ష్యయ్య ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బొక్క శ్రీకాంత్ గురు స్వామి, ప్రభాకర్ గురుస్వామి, శ్రావణ్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే అభివృద్ధి..

**అభివృద్ధికి మారు పేరు ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్**

**రూ.50లక్షల ఎంపీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు**

**మంత్రి పొన్నం కృషితో న్యాల్కల్ ఆర్టీసీ బస్టాండ్ కు పూర్వ వైభవం**

**వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి భాస్కర్ రెడ్డి**




**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

అభివృద్ధికి మారు పేరు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం .. ఏళ్ల నాటి చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీపై నమ్మకం తెలంగాణ ప్రజలంతా ఓటు వేసి గెలిపించిన అందరికి తెలిసిందే. అయితే ప్రజలకు ఇచ్చిన మాటల ప్రకారం అభివృద్ధి అంటే కాంగ్రెస్ .. కాంగ్రెస్ అంటే అభివృద్ధి అనే నినాదంతో ప్రజల వద్దకు పాలన అంటే ఇదేనేమో అన్నట్లుగా సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలానికి కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇందులో భాగంగా రూ. 50లక్షల నిధులు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మంజూరు చేసి మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి తో రూ. 15లక్షల నిధులు మంజూరు న్యాల్కల్ ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు మారనున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి వివరించారు. అదే విధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో మురికి కాలువల నిర్మాణాలు, సీసీ డ్రైనేజీ , వీధి దీపాల ఏర్పాట్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను త్వరలోనే చేపట్టనున్నట్లు వారు తెలిపారు. మండలానికి వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం స్పెషల్ గా రూ. 65లక్షల నిధులను మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజావాణి ఫిర్యాదు స్పందించిన తహాశీల్దార్

## స్మశాన వాటిక భూమిపై వారం రోజుల్లో సర్వేకు హామీ తహాశీల్దార్ అశోక్

**కొండాపూర్ మెజర్ న్యూస్**



కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ స్మశాన వాటిక స్థలంపై ఆక్రమణ ఆరోపణల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. సర్వే నంబర్ 101/2లో ఉన్న రెండు ఎకరాల భూమిని ఓ ప్రైవేటు వెంచర్ --- ఎలైట్ విస్టా, ప్రకాష్ గ్రూప్‌కు చెందిన నిర్వాహకులు ఆక్రమించారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.ఫిర్యాదుపై స్పందించిన తహాశీల్దార్ అశోక్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. వారం రోజుల్లో పూర్తి స్థాయి సర్వే చేపట్టి, భూమి ఆక్రమణకు గురైందో లేదో నిర్ధారించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.చుట్టుపక్కల పట్టాదారులకు నోటీసులు జారీ చేసి, సర్వే నిర్వహించి వారం రోజుల్లో పూర్తి నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని తహాశీ ల్దార్ అశోక్ స్పష్టం చేశారు. ఈ ఘటనపై గ్రామంలో ఉత్కంఠ నెలకొంది.

# అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పట్టివేత

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మంగళవారం ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్- సంగారెడ్డి టీమ్ పోతిరెడ్డిపల్లి బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీలు చేయాగా శంషాబాద్ కి చెందిన అజయ్ కుమార్ అనే వ్యక్తి అక్రమంగా ఎండు గంజాయిని అతని బైక్ లో బీదర్ నుండి హైదరాబాద్ తరలిస్తుండగా పట్టుబడ్డారు. అతని వద్ద నుండి (1.114 )కిలోల ఎండు గంజాయిని, వన్ బైక్ మరియు (01) మొబైల్ ఫోన్ ను స్వాధీనపరచుకుని , తదుపరి చర్యల నిమిత్తం నిందితుడిని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ కి తరలించారు .ఈ దాడులలో సీఐ శంకర్, ఎస్సై లు అనుదీప్ , హన్మంతు మరియు కానిస్టేబుల్స్ అరుణజ్యోతి, అంజిరెడ్డి సాయి శివకాంత్, రాజేష్ , శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాచణ్ణ స్వామి ముగింపు జాతర ఉత్సవాలు

**కోహిర్, మేజర్ న్యూస్ :**



శ్రీ రాచణ్ణ స్వామి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు జాతర ఉత్సవాలకు విచ్చేసిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు, ప్రజలు అన్నదాన ప్రసాదం స్వీకరించారు. ఆదివారం ధ్వజారోహణం, శిఖర పూజఅగ్నిగుండ దహ నం కార్య క్రమం నిర్వహించారు. స్వామి వారి పల్లకి సేవ, అగ్ని గుండ ప్రవేశ (తొక్కుట) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు అస్మా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లన్న పాటిల్, స్వామి, రాచయ్య, రాజు కుమార్, సాయిలు, అక్షయ్, చింతల్ గట్టు గ్రామ సర్పంచ్ విద్యా సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచణ్ణ స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం స్వామి వారి కల్యాణం, రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# నిధులు మంజూరును స్వాగతిస్తున్నాం..

## పనులు మాత్రం త్వరగా చేపట్టండి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు చేయడం స్వాగతిస్తున్నాం.. కాని ఆ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని బీజేపీ నాయకులు సతీష్ కులకర్ణి, బక్కారెడ్డి, రెడొల్ల నరసింహారెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన న్యాల్కల్ లో స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిధులు చేయడం మంచిదే కాని ..సాధ్యమైనంత త్వరగా పనుల చేపట్టాలన్నారు. గ్రామాలాభివృద్ధికిసైతం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు చేస్తున్నట్లు తెలిపారు. అందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించండి మహాప్రభో

## మున్సిపల్ నుంచి జిహెచ్ఎంసి గా మారిన తీరని సమస్యలు





**జిన్నారం మేజర్ న్యూస్:**
డంపింగ్ యార్డు సమస్యతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ సమీపంలో నిత్యం కాల్చివేతలు జరుపుతుండడంతో 1, 11 వ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే డంపింగ్ యార్డ్ ను తరలించేందుకు రామ్కీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న చెత్తను తరలించకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాలకులు, అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. ప్రతిరోజు గణ వ్యర్థాల కాల్చివేతతో ఎగిసిపడుతున్న వాయువుల ప్రాణాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని వాపోతున్నారు. కానీ తమ గోడును పట్టించుకునే నాయకులు, అధికారులు లేరని ఆవేదన చెందుతున్నారు. జిహెచ్ఎంసి గా మారిన పరిస్థితిలో ఏమాత్రం మార్పు లేదని నిట్టూర్పు విడుస్తున్నారు. ఇప్పటికైనా తమ ప్రాణాలను కాపాడేలా అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకొని డంపింగ్ యార్డులోని చెత్త ను తరలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం




**మునిపల్లి మేజర్ న్యూస్ :**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కృషితో హైదరాబాద్ లోని ఏఐజి ఆసుపత్రి సౌజన్యంతో మంగళవారం మండల కేంద్రమైన మునిపల్లి గ్రామ సర్పంచ్ రాజగోని సౌంధర్య నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పై మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంధ్యారాణి పాల్గొని మాట్లాడారు. మహిళలు రొమ్ము క్యాన్సర్(బ్రెస్ట్ క్యాన్సర్)పై అవగాహన కలిగి ఉండాలన్నారు. రొమ్ము క్యాన్సర్ కొందరికే వస్తుందనే అపోహ ఉందని, ఎవరికైనా ఆవ్యాధి వచ్చే అవకాశం ఉందని వివరించారు. ఈ విషయాన్ని మహిళ లందరు గుర్తించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేసే రొమ్ము క్యాన్సర్ టెస్టులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే ఆ కుటుంబంలోని మహిళలు ఖచ్చితంగా టెస్టులు చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ల సూచన మేరకు సరైన క్రమంలో టెస్టులు, మందులు వాడితే క్యాన్సర్ తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. అంతకు ముందు గ్రామ సర్పంచ్ సౌంధర్య నరేందర్ గౌడ్ మాట్లాడుతూ తన నమ్మకం ఉంచి ఓట్లు వేసిన గ్రామ ప్రజలందరికినేను ఎల్లప్పుడు అందుబాటులో ఉండివారికి సేవ చేస్తానన్నారు. ఈ క్యాంపు నిర్వహించేందుకు కృషి చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ్మాకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నర్సింలు, డాక్టర్ సంధ్యారాణి, గ్రామ ఉప సర్పంచ్ ఇందూరి పాండు, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వీరు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు పటేల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, వార్డు సభ్యులు మెంబర్ సలవంద్రి రాందాస్, రోడ్డే కుమార్, సీసీలు శివయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

## మొక్కు చెల్లించుకున్న ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి దంపతులు



బొల్లారం పరిధిలోని గాంధీనగర్ కాలనీలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నసంతర్పణ చేశారు. గత సంవత్సరం ఎన్నికల సమయంలో స్వామి వారి మొక్కును ఈ విధంగా చెల్లించుకున్నట్లు ఎమ్మెల్సీ అంజిరెడ్డి తెలిపారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్సీ దంపతులను, స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి,డివిజన్ బిజెపి అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు టి.రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ చారి, శ్రీకాంత్ యాదవ్, సురేందర్ ,సురేష్, నిర్వాహకులు , స్థానికులు గిరి, గోపి, యువకులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# గంజి మార్కెట్ వర్తక సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘనసన్మానం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సర్దార్ వల్లభాయ్ పటేల్ గంజి మార్కెట్ వర్తక సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు నూతనంగా ఎన్నికైన సందర్భంగా సన్మానించడం జరిగింది. మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణకు మార్కెట్ కమిటీ అసోసియేషన్ సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లు మాట్లాడుతూ మార్కెట్ గంజిలో సమస్య ఏదైనా ఉండి, తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త రమేష్, అధ్యక్షులు గుద్దేటి విశ్వేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నిజాంపురం అశోక్, సెక్రెటరీ వెన్న ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఓదెల రవీందర్, కోశాధికారి తాటికొండ వైద్యనాథ్, కమిటీ మెంబర్లు కొత్త రమేష్, మాలే శ్రీనివాస్, బెజగం ఆంజనేయులు, ఓం ప్రకాష్ , అమ్రాది రాజప్ప, సత్యనారాయణ, తాటికొండ రాజయ్య, కాశీనాథు, బసెట్టి సిద్ధన్న, సాయిరాం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొత్త లక్ష్మణ్, కొమ్మ రమేష్ పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద భద్రత చర్యలు ముమ్మరం... పటాన్ చేరు పోలీసులు సిద్ధం...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలో బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో సెక్షన్ 144 అమల్లోకి రానుంది. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఐదుగురికి మించి గుంపులుగా నిలబడడంపై నిషేధం, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచకూడదని ఆదేశించారు. సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు మరియు పరీక్ష అనంతరం పోస్ట్ ఆఫీస్ కు తరలించే వరకు ఎస్కార్ట్ ఏర్పాటు చేసి భద్రత ఉంటుందని తెలిపారు.

# వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోంది

**అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివి**
**మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్**
**లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి**
**రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేత**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

ఇందిరమ్మ రాజ్యంలోని తెలంగాణ ప్రభుత్వానికిఅభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు.మంగళవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హవెలి ఘనపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీలేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. ఒకవైపు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూనే డెవలప్మెంట్ పై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలన లో రేషన్ కార్డు ఇవ్వలేని దుస్థితి ఉండేదని, తమ ప్రభుత్వంలో నిరంతర ప్రక్రియగా చేశామన్నారు. డ్వాక్రా మహిళలకు కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ద్వారా డబ్బులు ఆదా చేస్తున్నట్లు తెలిపారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద మెదక్ నియోజకవర్గం లో ఇప్పటివరకు దాదాపు రూ 5కోట్లు అందజేశామన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.దేశంలో ఎక్కడ లేని విదంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు అందజేసినట్లు తెలిపారు అందజేశామన్నారు. ఒక్కొక్కటిగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఎడి విజయ నిర్మల హవెలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు అంజనేయులు గౌడ్, శంకర్ గౌడ్, దాయర రవి, హాఫిజ్, నాగిరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు పురుగుల పెంపకంపై రైతులకు ఆత్మా ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని తునికి రామానాయుడు పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం నాడు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో పట్టు పురుగుల పెంపకంపై ఆత్మా ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యకరమానికి మల్బరీ మరియు సెరికల్చర్ రేరింగ్ అరసెంట్రల్ సిల్క్ బోర్డ్ ములుగు నుండి సైంటిస్ట్ భువన, పాల్టేక్నికల్ ఆఫీసర్ రాఘువేంద్ర, ఈస్ట్ వైల్డ్ మెదక్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ప్రో లింగం, ఫ్రం స్టేట్ సెరికల్చర్ డిపార్ట్మెంట్ వారు పాల్గొని సెరికల్చర్ మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా సన్న రకాలైన బిపిటి 5204, తెలంగాణ సోనా 15048, కే నేమ్ 1638, జైశ్రీరామ్ హెచ్ఎంటి, డబ్లు జి యల్ 9624, జేజిఎల్ 1798 వానకాలానికి మంచి దిగుబడులు ఇస్తాయి కావున రైతులు దీని పట్ల ఎక్కువ మక్కువ చూపించి సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. పేరుగొన్న వంగడాలు నాణ్యత ఎక్కువగా ఉన్నవి పామ్ ఆయిల్ సాగు మీద వాటి సబ్సిడీల మీద అవగాహన కలిగించడం జరిగింది. ఒక నెలకి 70 నుంచి 1,00,000 వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. అందులో రెండు ఎకరాలలో 8 నుండి 10 బ్యాచులు వరకు కల్టివేషన్ చేయొచ్చని చెప్పారు. రైతులకు ప్రోత్సహిస్తూ సబ్సిడీ రూపంలో సెంట్రల్ సిల్క్ బోర్డు 50% అలాగే స్టేట్ సెరికల్చర్ డిపార్ట్మెంట్ నుంచి 25% షేర్ అనేది ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పుణ్యవతి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ స్వప్న, ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలం కేంద్రంలో యదేచ్ఛగా ఇసుక దందా:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**



మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలోని పైతర తుక్కాపూర్ మంజీరా వాగు పరిసర ప్రాంతాల నుండి అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగిస్తున్నారు పట్టించుకోని పోలీస్ రెవెన్యూ అటవీ శాఖ అధికారులు ఇష్ట తిరిగా కొనసాగుతున్న ఇసుక దందా పట్టించుకునే నాధుడే కరువైన వైనంఅక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు. అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కొల్చారం పోలీసులకు అప్పగించారు.ఎస్ఐ మహమ్మద్ మైనుద్దీన్ ట్రాక్టర్ ను స్టేషన్ కు తరలించి,కేసు నమోదు చేసి సీజ్ చేశారు.

## మూగజీవాల పట్ల దాతృత్వం చాటుకున్న మెదక్ డిపిఆర్ ఓ రామచంద్ర రాజు



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

మెదక్ జిల్లా కేంద్రంలో ఉదయం స్టేడియం వద్ద క్రికెట్ ప్రాక్టీస్ నెట్ నందు దురదృష్టవశాత్తు చిక్కుకొని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అడవి కుందేలు పిల్లను ఉదయం వాకింగ్ లో భాగంగా అటుగా నడిచి వెళ్తున్న డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, మెదక్ పశువర్ధక శాఖ డాక్టర్, ఎండి కాజా సలావిద్దీన్, ఏపీఆర్ఓ బాబు, గమనించడం జరిగింది .వెంటనే స్పందించిన డి పి ఆర్ ఓ చలించిన హృదయంతో మానవీయ కోణంలో వెంటనే దానిని రక్షించి మెదక్ పశువర్ధక డాక్టర్ గారు వద్దకు తీసుకువెళ్లగా చికిత్స అందించడం జరిగింది. ప్రస్తుతం అది కోలుకున్నది.ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ పశుపక్షాదులు మూగజీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని వేసవి తాపాన్ని తట్టుకోలేక తాగునీటి కోసం చెలిమలు, ఇండ్ల వద్ద కుళాయిలు గోలే లు వద్దకు జంతువులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు వాటికి ఎటువంటి హాని తలపెట్టకుండా ఉండాలన్నారు. మూగ జీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉంటే ఆ భగవంతుని కరుణాకటాక్షాలు మనకు సిద్ధిస్తాయనిఈ సందర్భంగా వెల్లడించారు. ప్రతి ఒక్కరు మూగజీవాలను పరిరక్షించాలని చెప్పారు.

## ఉపాధి హామీ కూలి పనులు ప్రారంభం

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ కనకరాజు ఆధ్వ ర్యంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 100 రోజుల పనులలో భాగంగా ఉపాధి కూలీలకు పని కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి ఉన్నారు.

## వరి పంటలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన

**తూప్రాన్ మేజర్ న్యూస్**

సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడి వస్తుందని డాక్టర్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. గుండారెడ్డిపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గంగుమళ్లు మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది.రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానవన శాఖ అధికారి రచన గారు ఆయిల్ పామ్ మరియు కూరగాయల సాగు గురించి రైతులకు వివరించడం జరిగింది.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగా మల్లు, ఏ ఈ ఇంద్రయ్య , వెంకటాయపల్లి సర్పంచ్ హరీష్ గౌడ్ రైతులు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన తూప్రాన్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు



**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్‌లో మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కు చెందిన ఆరుగురు విద్యార్థులు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తెలిపారు. ఈ విజయంతో పాఠశాల విద్యా నాణ్యత, విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల నిబద్ధత స్పష్టంగా ప్రతిఫలించాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి డా. పర్వతి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ విశిష్ట ఫలితం పాఠశాలలో అమలు చేస్తున్న సమర్థవంతమైన బోధనా విధానాలకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను లక్ష్యసాధన వైపు దారితీసిన ఉపాధ్యాయుల అహర్నిశల శ్రమ ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, సహకరించిన బోధనా సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధిస్తూ పాఠశాల ప్రతిష్ఠను మరింతగా పెంపొందించాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులు ఇలాంటి విజయాలను స్ఫూర్తిగా తీసుకుని మరింత కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదోడి ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

## మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి సహకారంతో కౌడిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సుమలత కి రూ. 53 వేల విలువగల సిఎంఆర్ఎఫ్ మంజూరైన చెక్కును మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మంగళవారం నాడు మండల కేంద్రంలోని తన స్వగ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తుందనీ, ఈ పథకం కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంది అన్నారు. అనంతరం వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు దేవందర్, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా, నాన్ల వెంకటేశం, రాగుల బుమయ్య పటేల్, కిషోర్ గౌడ్, జగన్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రజకులపై అగ్రవర్ణాల దాడి హేయమైనా చర్య.

**-అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలి**
**-రజక సంఘం మండలాధ్యక్షుడు దీటి రాజు**





**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక కులస్తులను కించపరచడమే కాకుండా అమానవీయంగా రెండు నెలల పసికందును అగ్రకుల పెత్తందారులు బలితీసుకోవడం అత్యంత హేయమైనా చర్యయని రజక సంఘం మండలాధ్యక్షుడు దీటి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో పసి బిడ్డ మృతికి కారణమైన అగ్రకుల పెత్తందారులకు వ్యతిరేకంగా రజక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రజక సంఘం మండలాధ్యక్షుడు దీటి రాజు మాట్లాడుతూ. రజక కులస్తులను కించపరచడమే కాకుండా పసిబిడ్డ మృతి కారణమైన అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులే అగ్రకుల పెత్తందారులపై దాడి చేసినట్లు పోలీసులు కేసులు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. పసి బిడ్డ మృతికి కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రజకులంతా ఏకమై రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేస్తామని దీటి రాజు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, బీసీ,రజక సంఘాల,ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వ్యక్తి కి సంజీవని ఆసుపత్రి వైద్యుల చేతిలో ప్రాణాలు రక్షింపబడ్డాయి..

**రామాయంపేట, మేజర్ న్యూస్**



స్థానిక కామారెడ్డి రోడ్డు వినాయక ఫంక్షన్ హాల్ ఎదుట సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఒకరిని ఘటనస్థలికే వెళ్లిన వైద్యులు ప్రాణాన్ని రక్షించారు. కామారెడ్డి జిల్లా ఇసన్నాపల్లి వాసి నరసయ్య ద్విచక్ర వాహనంపై వెళ్తూ ట్రాక్టర్ ఢీకొని తీవ్ర గాయాలతో పడివున్న అతన్ని స్థానికులు గమనించి సంజీవని ఆసుపత్రి డాక్టర్ కమల్ కు ఫోన్ చేసి సమాచారం అందించారు. హుటాహుటిగా ఘటన స్థలానికి డ్యూటీ డాక్టర్ నాగరాజు చౌహాన్ ,అనేస్తేసియా అసిస్టెంట్ కళ్యాణ్ వారి బృందాన్ని పంపించి ప్రథమ చికిత్స చేసి హాస్పిటలల్ కు 108 అంబులెన్స్ లో పోలీసుల సహాయంతో తరలించి గుండె మరియు ఊపిరితిత్తులకు అవసరమయ్యే కృత్రిమ శ్వాసను ఈటీ ట్యూబ్ అనే పరికరం ద్వారా కృత్రిమ శ్వాసను అందించారు. ఎమర్జెన్సీ వైద్యం కొరకై కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ సంఘటనపై డాక్టర్ కమల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించవలసిందిగా కోరారు. ప్రతి వాహనాదారుడు హెల్మెట్ ధరించడం వలన ఇలాంటి సంఘటనలను కొంత వరకైనా నివారించవచ్చన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య




**చేర్యాల మేజర్ న్యూస్ ....**

చేర్యాల: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ముస్త్యాల బాల్ నర్సయ్య,చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురువడంతో పార్టీ నాయకులతో కలిసి నష్టపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం చేర్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. కురిసిన వర్షం కారణంగా వరి, మొక్కజొన్న, మిరప పంటలు దెబ్బతిన్నదన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో, రైతు సమన్వయ సమితి సిద్దిపేట జిల్లా మాజీ కన్వీనర్ అంకుగారి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, మాజీ ఉప సర్పంచ్ మంచాల కొండయ్య, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, పచ్చిమడ్ల సిద్ధిరాములు,బి రెడ్డి ఇన్నారెడ్డి, కాశెట్టి భాగయ్య,కామల్ల కమలాకర్, బండి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల నూతన ఎస్సైని కలిసిన సీపీఐ నాయకులు

**చేర్యాల మేజర్ న్యూస్ ..**

చేర్యాల : చేర్యాల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అపూర్వ రెడ్డిని సీపీఐ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని ఎస్ఐ కి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సంతోష, ఈరి సత్తవ్వ, బింగి పోషయ్య, తదితరులు పాల్గొన్నారు

# చోరీ కేసును చేదించిన జోగిపేట పోలీసులు

## 13 తులాల బంగారం రికవరీ జోగిపేట సీఐ అనిల్ కుమార్



**అందోల్ మేజర్ న్యూస్ :**

ఈనెల 19వ తేదీన జోగి పేట బస్టాండ్ నుంచి హైదరాబాద్ లో బంధువుల పెళ్లికి వెళుతున్న ఓ మహిళ బ్యాగులో నుంచి బంగారం బ్యాగు చోరీ చేసిన కేసులో ఓ మహిళను అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు జోగిపేట సిఐ అనిల్ కుమార్ తెలిపారు. మంగళవారం కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. అల్లాదుర్గం గ్రామానికి చెందిన లక్ష్మి సంగారెడ్డిలో బంధువుల పెళ్లికి అల్లాదుర్గం నుంచి జోగిపేటకు వచ్చింది. జోగిపేటకు చెందిన తన వదిన స్వరూప తో కలిసి హైదరాబాద్ వెళ్లేందుకు బస్టాండ్ కు చేరుకుంది. సంగారెడ్డి బస్సు ఎక్కుతుండగా లక్ష్మి బట్టల బ్యాగులో బంగారం దాచుకున్న బ్యాగు గుర్తు తెలియని మహిళ దొంగిలించిందని జోగిపేట పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని పోలీసులు సిసి ఫుటేజీ ఆధారంగా బంగారం బ్యాగు దొంగలించిన మహిళను గుర్తించారు. కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన వడ్డే హనుమమ్మ మహిళ దొంగిలించినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఆమెను విచారించి ఆమె వద్ద నుంచి 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీన పరుచుకొని, మంగళవారం నిందితురాలు ఇంటి వద్ద ఆమెను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు. నిందితురాలు గతంలో సెల్ ఫోన్లు, డబ్బులు దొంగతనాలు చేసే అలవాటు ఉందని విచారణలో తేలినట్లు సిఐ తెలిపారు. 19వ నిందితురాలు కూలీ పనుల కోసం సంగారెడ్డికి వెళ్లి కూలి దొరకకపోవడంతో జోగిపేట బస్టాండ్కు వచ్చినట్లు తెలిపారు. ఏదైనా దొంగతనం చేయాలని నిర్ణయం చేసుకొని ఈ చోరీ చేసినట్లు ఆమె ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ లు సంజీవ్, వీరేశం, సురేష్ లు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడంలో మంచి కృషి చేసినట్లు వారిని అభినందిస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ 2 దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# వార్డులోని ప్రతి సమస్యను పరిష్కారిస్తా



## మున్సిపాలిటీ చైర్మెన్ కృష్ణారెడ్డి

**అందోల్ మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తామని అందోల్ -జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, స్థానిక 12 వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన సరస్వతి ఆధ్వర్యంలో వార్డులో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ వార్డులోనీ పారిశుధ్య సమస్య ,విధి దీపాలు,కరెంట్ స్తంభాల సమస్యను వచ్చిన చైర్మెన్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యకు పరిష్కారం చెయ్యాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. వార్డులో ప్రధానంగా డాకూర్ రోడ్ నుండి రాజరాజేశ్వర మందిరము వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్,అలాగే వార్డులోని కందకం పైన సీసీ రోడ్ ఏర్పాటు చేయాలని కోరగా మంత్రిగ కృషితో త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం చేస్తామని హామీనిచ్చారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదర్శ వంతమైన వార్డుగా తీర్చిదిద్దుతమన్నారు ఆయన వెంట వైస్ చైర్మన్ చిట్టిబాబు,మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్,పట్లోళ్ల ప్రవీణ్,నాగరాజ్ (నాని) నాయకులు ఉల్వల శ్రీనివాస్,దుర్గేశ్,మల్లేశం, భీమ్ రాజ్, కడల మల్లేశం, సయ్య కార్తీక్,అల్లే రాకేష్ మున్సిపల్ అధికారులు నాగులపల్లి అంజయ్య, మహేందర్,వర్షిణి, తదితరులు పాల్గొన్నారు

# తమకు భూమి పట్టాపాస్ పుస్తకాలు జారీ చేయాలని బాధితుల వేడుకోలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని జమాల్ పూర్ గ్రామ శివారులోని 39 వ సర్వే నెంబర్ లో గత 30 సంవత్సరాల క్రితం పంపాడ్ గ్రామానికి చెందిన తుకమ్మ 3.5 ఎకరాలు,మణెమ్మ 1 ఎకరం కొనుగోలు చేసి సాగుచేసుకుంటున్న భూమికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జారీచేసిన పట్టా పాస్ బుక్ లు తప్ప తెలంగాణ



రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ప్రవేశపెట్టిన అనంతరం ఇప్పటివరకు నూతన పట్టా పాస్ బుక్ లు జారీ చేయలేదని అందుకు గల కారణాలను తెలుసుకోగా గతంలో ఉన్న విఆర్వో లు,రెవెన్యూ అధికారుల తప్పిదం,కాసులకు కక్కుర్తి పడడం వల్ల 39 వ సర్వే నెంబర్ లో భూములను అసలు కంటే 113 ఎకరాలు ఎక్కువ ఉన్నట్లు చూపించి సబ్ రిజిస్టర్ లు రెండు మూడు సార్లు రిజిస్ట్రేషన్ చేయడం అప్పటి తహశీల్దార్ ప్రొసీడింగ్ జారి చేశారని తెలిసి పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికి తమకు న్యాయం జరగలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు నూతన పట్టా పాస్ బుక్ లు జారీ చేయాలని వేడుకుంటు మంగళవారం నాడు తహశీల్దార్,నాయబ్ తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాగరాజుకు వినతిపత్రాన్ని అందించారు.

# మున్సిపల్ చైర్మన్ వనితసంతోష్,వైస్ చైర్మన్ షఫీ,కౌన్సిలర్ వీణ హరీష్ లకు ఘన సన్మానం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి మహాసంస్థాన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ షఫీ అహ్మద్, 21 వార్డు కౌన్సిలర్ తోపాజి వీణ హరీష్ సన్మాన కార్యక్రమం మంగళవారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. నూతన చైర్మన్ వనిత మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరి కృషి వల్లే తాను మున్సిపల్ చైర్మన్ స్థాయి వరకు ఎదిగినట్లు చెప్పారు. ఇలాంటి సహకారం కావాలన్నా అందిస్తారని పేర్కొన్నారు. ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. తన కోడలు వీణ కౌన్సిలర్ గా విజయంలో ఆర్యవైశ్యుల సహకారం మర్చిపోలేనని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చిలింగం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి నామ శ్రీనివాస్, కోశాధికారి ఆమెటి భాస్కర్, యువజన సంఘం అధ్యక్షుడు తోపాజి హరీష్, వాసవి మహా సంస్థాన్ కోశాధికారి జూలకంటి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు అందరూ రాజకీయంగా ఎదగాలి

## - బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు కరికే సత్యనారాయణ

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

బీసీలు అందరూ రాజకీయంగా ఎదగాలి బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, పటాన్ చెరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కరికే సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం రామచంద్రాపురం డివిజన్ లో విలేకరుల సమావేశంలో కరికే సత్యనారాయణ మాట్లాడుతూ.. రాజకీయాలలో బీసీ కులస్తులందరూ ప్రజాప్రతినిధులుగా, నాయకులుగా రాణించాలని తెలిపారు. బీసీలందరికీ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయంలోనే సమచిత స్థానం కలిగిందన్నారు. బీసీ నాయకులకు అన్ని విధాలుగా ప్రోత్సహించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. బీసీలకు ఎక్కువగా పదవులు ఇచ్చిన పార్టీ టిడిపి అన్నారు. గడిచిన మున్సిపల్ ఎన్నికల్లో ఆయా ప్రాంతాల్లో బీసీలు మున్సిపల్ చైర్మన్ లుగా, వైస్ చైర్మన్లుగా, కౌన్సిలర్లుగా గెలుపొందడం జరిగిందని తెలిపారు. బీసీలందరూ ఐక్యంగా ఉంటూ, ప్రజలకు అన్ని విధాలుగా సేవ చేయాలని తెలిపారు. అదేవిధంగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ఎన్నికల్లో తన కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా, బయటి వ్యక్తులకు పోటీ చేసే అవకాశం ఇవ్వాలని సూచించారు. ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ బిసి బిడ్డ అయినందుకు సంతోషపడాలి గాని, నీలం మధు అడుకోవడం సబబు కాదన్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక సమయంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలను అడ్డుకోవాలని చూడడం అనైతికమన్నారు. ఇప్పటికైనా బీసీల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు నహీం, నరసింహ, మల్లేష్, ఫకీరమ్మ, బాలరాజ్, నజీజ్, రఫిక్, కృష్ణ, రామచందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

